# పి శివ శంకర్ గారి జీవిత చరిత్ర




కోడూరి చంద్రయ్య
6281606258



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు రిటైర్డ్ న్యాయమూర్తి తరిగొప్పుల మహేందర్

## (సీరియల్ 13వ భాగం)

-దామోదరం సంజీవయ్య గారు కూడా నాయకునిగా ముఖ్యమంత్రిగా రెడ్డి వర్గానికి వ్యతిరేకంగా బాహా బాహీగా కొట్లాడినాడు. "బీసీ ఉద్యమానికి మద్దతును ఇచ్చారు"




ఎల్బీనగర్ ప్రజా స్వేచ్ఛ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా తన పదవి కాలం పూర్తి కాగానే శ్రీ సంజీవరెడ్డి తిరిగి రాష్ట్ర రాజకీయాల్లోకి రావాలనుకున్నారు. 1962లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో పోటీ చేసి గెలిచి, మళ్ళీ సీఎం అయ్యారు. అయితే ఎన్నికల ఫలితాలు వెలువడగానే శ్రీ సంజీవరెడ్డికి శ్రీ దామోదరం సంజీవయ్యకు మధ్య విభేదాలు తారా స్థాయికి చేరుకున్నాయి. సంజీవయ్య గారికి కర్నూలు జిల్లా మీద రాజకీయంగా చాలా పట్టు ఉంది. ఇది సంజీవరెడ్డి భరించలేకపోతున్నారు. అందుకే 1962 ఎన్నికల్లోనే పార్టీ జాతీయ అధ్యక్షుడిగా వీలైనంత ఎక్కువగా తన అనుయాయులకే టికెట్లు లభించేలా ఆయన తన పలుకుబడిని ఉపయోగించారు. కానీ ఆ అభ్యర్థులలో అధిక శాతం మంది సంజీవయ్య గారి అభ్యర్థుల చేతుల్లో ఓడిపోయారు. ఇది ఎలా జరిగిందంటే, కాంగ్రెస్ పార్టీ టికెట్లు సంజీవరెడ్డి గారి అనుయాయులకే ఎక్కువ రావటంతో, సంజీవయ్య గారి అనుయాయులు ఇతర పార్టీల అభ్యర్థులుగానో, స్వతంత్ర అభ్యర్థులుగానో పోటీ చేశారు. వాళ్ల చేతుల్లో ఓడిపోయిన రెడ్డి కులస్తులలో కోట్ల విజయభాస్కర్ రెడ్డి సంజీవరెడ్డి గారి అల్లుడు రాంభూపాల్ రెడ్డి కూడా ఉన్నారు. పైగా, పుండు మీద కారం చల్లినట్లుగా గెలిచిన సంజీవయ్య వర్గీయుల్లో ప్రైవేట్ బస్సు ఆపరేటర్లు కూడా ఉన్నారు. రాష్ట్రంలో రాజకీయాలు ఇలా నడుస్తుండగా, జాతీయస్థాయిలో బీసీల వర్గీకరణ పై కాకా కలేల్కర్ కమిషన్ ఇచ్చిన నివేదికను కేంద్రం తిరస్కరించంది. 1961 ఆగస్టు 14 నాటి లేఖ ద్వారా "రాష్ట్రాలు తమ తమ బిసి వర్గీకరణల జాబితాను సొంతంగా తయారు చేసుకోవాలి. అయితే కేవలం కులాన్ని బట్టి కాక ఆర్థికంగా వెనుకబడిన ప్రాతిపదికగా తీసుకోవాలి" అని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్ర ప్రభుత్వం లేఖ రాసింది. ఇది శివ శంకర్ గారిని ఆశ్చర్యపరిచింది ఆక్రోషం కలిగించింది. ఇదేమిటి ఇలా జరిగింది ? ఇది రాజ్యాంగ విరుద్ధం కదా ! రాజ్యాంగంలో 'బీసీలు అంటే' సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన వర్గాలు' అని కదా నిర్వచించబడింది. ఆర్థికంగా వెనుకబడి ఉండటం ప్రాతిపదిక అన్న మాటలు రాజ్యాంగ నిర్మాతలు ఎక్కడ పేర్కొనలేదే ! కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు రాసిన లేక 1962లో కొత్త ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి ముందుకు రాగానే, ఆయన అంతకుముందు ముఖ్యమంత్రి సంజీవయ్య గారు జారీ చేయించిన 'బీసీ జాబితా' ప్రక్రియ ఉత్తర్వులను రద్దు చేశారు. అలా చేసి, అంతకుముందు హైదరాబాద్ ఆంధ్ర రాష్ట్రాలలో ఉన్న బీసీల జాబితా తెప్పించమని ఆదేశించారు... అధికారులు తెప్పించారు. అలా వచ్చిన రెండు జాబితాలలో కలిపి మొత్తం బీసీ కులాలు 160 కి పైగా ఉన్నాయి 'ఇదేమిటయ్యా ఇన్నే ఉన్నాయి. నిజమైన బీసీలు ఎవరో అధ్యయనం చేయండి. మొత్తం జాబితా 90 కి దాటకుండా చూడండి' అని అధికారుల్ని సంజీవరెడ్డి గారు ఆదేశించారు. అంతే నిర్దిష్టమైన మార్గదర్శక సూత్రాలు ఏవి లేకుండా, కేవలం కేంద్ర ప్రభుత్వం సూచించిన 'ఆర్థికంగా వెనుకబడి ఉండటం' ప్రాతిపదికగా జాబితా తయారు చేయటం మొదలుపెట్టారు. అయితే ఈ బాధ్యత నిర్వహిస్తున్న క్రింది అధికారులు గతంలో బూర్గుల రామకృష్ణారావు గారి హయాంలో , సంజీవయ్య గారి హయాంలో శివశంకర్ గారు పడిన తాపత్రయం, వారి ప్రయత్నాలు ప్రత్యక్షంగా చూసినవాళ్లు అందుకని ఈ కొత్త జాబితా తయారీలో వాళ్ళు శివశంకర్ గారి సహాయం కోరారు. శివ శంకర్ గారు వాళ్లకి ఒక విషయం స్పష్టం చేశారు. బీసీల జాబితా తయారు చేయాలంటే ముందుగా ఆయా వర్గాల సామాజిక, విద్యాపరమైన ఆర్థికపరమైన వెనుకబాటుతనాన్ని నిర్ధారించేలా ఒక అధ్యయనం జరగాలి. అలాంటి అధ్యయనం ఆధారంగా తయారయ్యే జాబితా మాత్రమే ఎలాంటి కోర్టులోనైనా ఎలాంటి పరీక్ష నైనా తట్టుకొని నిలబడగలదు. పైగా ఆ జాబితాలో నిజాయితీని కూడా ఎవరు ప్రశ్నించరు. శివ శంకర్ గారు ఇంత స్పష్టంగా వివరించి చెప్పినా , అధికారులు పాటించడానికి ధైర్యం చేయలేకపోయారు. ప్రధాన కారణం జాబితా త్వరగా తయారవ్వాలని ముఖ్యమంత్రి నుంచి వస్తున్న ఒత్తిడి శివశంకర్ గారికి ఇది నచ్చలేదు.కానీ శివశంకర్ గారు దూరంగా ఉంటే బీసీలకు న్యాయం జరగదేమోనన్న బెంగ వెంటాడుతుంది. కోర్టులో చుక్కెదురవుతుందేమో నన్న ఆరాటం తరుముతోంది ... సరే, ఏ మేరకు న్యాయం చేయగలనో , శాస్త్ర బద్దంగా జాబితా తయారయ్యేలా సహకరించగలనో ! ఆ మేరకు చేయాలన్న కృతనిష్టతో రంగంలోకి శివశంకర్ గారు దిగారు. శివ శంకర్ గారి వైపు నుండి న్యాయస్థానాల్లో శల్య పరీక్షలు తట్టుకొని నిలబడగలిగేలా కొన్ని మార్గదర్శక సూత్రాలను శివశంకర్ గారు నిర్దేశించుకున్నారు. వాటి ప్రకారం బీసీ వర్గాల్లో చేర్చదగిన ప్రతి బీసీ కులానికి సమర్థనీయమైన కారణాలను జత పరుస్తూ ఒక జాబితాన్ని తయారు చేశారు. ఇలా చేస్తున్నప్పుడే ఆంధ్ర ప్రాంత కాపు కులానికి చెందిన కొందరు న్యాయవాద మిత్రుల్ని, "కాపుల్ని బీ సీ జాబితాలో చేర్చడానికి తగిన కారణాలు తయారు చేసే ఇవ్వండి" అని శివశంకర్ గారు అడిగారు. పాత జాబితాలో కాపులు బీసీ జాబితాలో ఉన్నారు. కానీ ఇప్పుడు తయారయ్యే జాబితా కి ఒక శాస్త్ర బద్ధత ఉండాలి కదా ? అయితే ఆ ఆంధ్ర ప్రాంత న్యాయవాద మిత్రులకు కాపుల్ని బీ సీ జాబితాలో చేర్చాలి అన్న ప్రతిపాదన అనుమానకరంగా తోచింది. తిరస్కరించారు. తరువాయి భాగం రేపటి సంచికలో

## కోట్ల మంది బిసి కులాల జనాభా పరువు తీస్తున్న

### 80 బిసి ఎంపీలు, రాజ్యసభ సభ్యులు, కేంద్ర మంత్రులు.

ఎల్బీనగర్ ప్రజా స్వేచ్ఛ

బీసి కులాల ఉద్యమ పోరాట సంఘం తెలంగాణ రాష్ట్ర సీనియర్ నాయకులు, కుమ్మరి సంక్షేమ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు, మాజీ న్యాయమూర్తి శ్రీ తరిగొప్పుల మహేందర్ గారు మాట్లాడుతూ స్వతంత్రం వచ్చి 80 సంవత్సరాలు కావస్తున్నప్పటికీ ప్రతి పార్లమెంట్ ఎన్నికలలో సుమారు 100 మంది బిసి కులాల వారు పార్లమెంటు సభ్యులుగా ఎన్నికైనప్పటికీ బీసీ కులాల వారికి చట్టసభలలో రిజర్వేషన్లకై నోరు తెరిచి పోరాడిన సందర్భము కనిపించడం లేదనీ బిసి కులాల ఎంపీలు పార్టీలకు కట్టు బానిసలై నోరు మూసుకొని బీసీ కులాల వారికి ద్రోహం చేస్తున్నారని మహేందర్ గారు అన్నారు. మొన్నటి లోక్ సభ ఎన్నికలలోను సుమారు వందమంది పార్లమెంటు సభ్యులు బిసి కులాల నుండి గెలిచినవారు ఉన్నారనీ ఇందులో 27 మంది బీసీ కులాల వారు కేంద్ర మంత్రులుగా కూడా వ్యవహరిస్తున్నారనీ బీసీ కులాల నుండి గెలిచిన పార్లమెంటు సభ్యులు మాతృ సంస్థ అయినటువంటి బీ సీ కులాల వారికి రాజకీయ ఆర్థిక సాంఘిక సమతుల్యను కాపాడటానికి బీసీ కులాల ఎంపీలు నిన్న 22వ తేదీ నుండి ప్రారంభమైన పార్లమెంట్ సమావేశాల్లో చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లకై పోరాడాలని మరియు గత ఏడాది సెప్టెంబర్ లో ఆగ మేఘాల మీద రెండు రోజులు పార్లమెంటును సమావేశపరిచి 33% మహిళలకు రిజర్వేషన్లు కల్పించిన మహిళా బిల్లులో బిసి మహిళలకు 50 శాతం రిజర్వేషన్ల అవకాశం కల్పించాలని మహేందర్ గారు కోరినారు. పార్లమెంటులో 543 స్థానాలు గల దానిలో చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తే సుమారు 270 మంది బీ సి కులాల నుండి పార్లమెంటు సభ్యులుగా చట్టబద్ధంగా ఎన్నుకోబడతారనీ ఏ పార్టీని బీసీలకు టికెట్లు ఇవ్వమని కోరే అవసరము, బ్రతిమిలాడడం ఉండదనీ బిసి మహిళలకు ప్రభుత్వం ప్రకటించిన 33% మహిళా రిజర్వేషన్లలో 50% బీసీ మహిళలకు రిజర్వేషన్లు అనగా 543లో 33 శాతం అనగా సుమారు 170 స్థానాలు మహిళలకు చట్టబద్ధంగా రిజర్వేషన్లు కల్పించబడుతున్న దానిలో ఈ 170 నుండి 50 శాతం బిసి మహిళలకు రిజర్వేషన్ల అవకాశం కల్పిస్తే 85 మంది బీసీ కులాల నుండి మహిళలు కూడా పార్లమెంటులో కూర్చుండే అవకాశం కలుగుతుందనీ అందువలన ప్రస్తుతము



పార్లమెంటులో గల సుమారు 100 మంది బిసి ఎంపీలు చట్టసభల్లో బీసీల రిజర్వేషన్లకై మరియు మహిళా బిల్లులో 33% లో 50% బీసీ మహిళలకు రిజర్వేషన్లకై నోరు తెరిచి చి పార్లమెంటు సమావేశాల్లో ప్రసంగించి చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లకై పోరాడాలని మహేందర్ గారు కోరినారు బీసి కులాల పార్లమెంటు సభ్యులు తమ తమ పార్టీలకు కట్టు బానిసలుగా మారి దేశంలోని ఎనబై కోట్ల జనాభా బీ సీ కులాల వారికి అన్యాయం చేయకూడదని ఈ సందర్భంగా కోడూరి చంద్రయ్య గారు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో బిసి కులాల ఉద్యమ పోరాట సంఘం కరీంనగర్ జోన్ కన్వీనర్ కే ఏ నర్సింహులు గారు, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బిసి కేయూ పిఎస్ కో కన్వీనర్లు కడార్ల నరసయ్య గారు, మూల భాస్కర్ గౌడ్ గారు మంచిర్యాల జిల్లా కన్వీనర్ ఆడేపు లక్ష్మీనారాయణ గారు , కో కన్వీనర్ బాలసాని శ్రీనివాస్ గౌడ్ గారు,, యువ నాయకుడు దాసరి శ్రీనివాస్ గారు, ఐలవేణి రవి గారు. కోడిజుట్టు రాజయ్య గారు కూడల శ్రీధర్ రావు గారు తదితరులు పాల్గొన్నారు.

# బిజినెస్

# కేవలం రూ.100తోనే నెల రోజుల వ్యాలిడిటీ.. బీఎస్ఎన్ఎల్ అదిరిపోయే ప్లాన్


దేశంలో Jio, Airtel, Vodafone Idea, BSNL టెలికాం సేవలను అందిస్తున్నాయి. ఇటీవల దేశంలోని ప్రముఖ టెలికాం సర్వీస్ ప్రొవైడర్ జియో రీఛార్జ్ ఛార్జీలను భారీగా పెంచింది. ఇది కాకుండా వోడాఫోన్ ఐడియా, ఎయిర్‌టెల్ కూడా రీఛార్జ్ ఛార్జీలను దాదాపు 26 శాతం పెంచాయి. దీని గురించి వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు. వారికి కొంత ఉపశమనం కలిగించడానికి బీఎస్ఎన్ఎల్ వివిధ ప్లాన్‌లను ప్రవేశపెడుతోంది. ఇతర నెట్‌వర్క్ కంపెనీలు పెంచినా బీఎస్ఎన్ఎల్ మాత్రం పెంచకుండా తక్కువ ధరల్లో రీఛార్జ్ ప్లాన్స్ అందిస్తోంది. దీని కారణంగా చాలా మంది వినియోగదారులు తమ మొబైల్ నంబర్‌ను బీఎస్ఎన్ఎల్‌కి మార్చుకుంటున్నారు. ఇటీవలి సర్వే ప్రకారం, చాలా మంది ప్రజలు మొబైల్ నంబర్‌ను ఇతర నెట్‌వర్క్‌ల నుండి బీఎస్ఎన్ఎల్‌కి మార్చడానికి సిద్ధంగా ఉన్నారు. ఈ దశలో వివిధ రీఛార్జ్ ప్లాన్‌లను ప్రవేశపెట్టడం, తగ్గించడం వలన నెలవారీ ప్లాన్




ఏమిటో చూద్దాం.బీఎస్ఎన్ఎల్ అత్యంత తక్కువ ధరల్లో 30 రోజుల రీఛార్జ్ ప్రణాళికను కూడా అందిస్తుంది. రూ.199 రీఛార్జ్ ప్లాన్ 30 రోజుల చెల్లుబాటుతో అందించబడుతుంది. ఈ ప్లాన్ మొత్తం నెలకు 60 GB డేటాను అందిస్తుంది. రోజుకు 2 GB డేటా లభిస్తుంది. ఈ ప్లాన్ రోజుకు 100 ఎస్ఎంఎస్‌లు, అపరిమిత కాల్‌లను ఉచితంగా అందిస్తుంది. రూ.108 రీఛార్జ్ ప్లాన్ 28 రోజుల చెల్లుబాటుతో వస్తుంది. ఈ ప్లాన్ మొత్తం నెలకు 28జీబీ డేటాను అందిస్తుంది. రోజుకు ఒక జీబీ డేటా.

ఈ ప్లాన్ రోజుకు 100 ఎస్ఎంఎస్‌లు, అపరిమిత కాల్‌లను ఉచితంగా ఉంటాయి. దీనితో మీరు 100 రూపాయలతో రీఛార్జ్ చేసుకోవచ్చు. ఒక నెల పాటు టెన్షన్ లేకుండా తక్కువ ధరల్లో పొందవచ్చు.జియో, ఎయిర్‌టెల్ సంగతేంటి?: జియో రూ. 249 రీఛార్జ్ ప్లాన్ 28 రోజుల చెల్లుబాటుతో అందిస్తోంది. ఈ ప్లాన్ రోజుకు ఒక జీబీ డేటాతో వస్తుంది. రూ.299 రీఛార్జ్ ప్లాన్ 28 రోజుల చెల్లుబాటుతో ఉంటుంది. ఇందులో రోజుకు 1.5%+దీ% డేటాను అందిస్తుంది. రూ.349 రీఛార్జ్ ప్లాన్ 28 రోజుల చెల్లుబాటుతో మొత్తం నెలకు 56 GB డేటాను అందిస్తుంది. రోజుకు 2 GB డేటా అందుతుంది.అదేవిధంగా ఎయిర్‌టెల్ రూ. 249 రీఛార్జ్ ప్లాన్ 28 రోజుల చెల్లుబాటుతో అందుతుంది. ఈ ప్లాన్ రోజుకు ఒక జీబీ డేటాను అందిస్తుంది. రూ.299 రీఛార్జ్ ప్లాన్ 28 రోజుల చెల్లుబాటుతో వస్తుంది. ముఖ్యంగా ఈ ప్లాన్ రోజుకు 1.5 GB డేటాను అందిస్తుంది.

## పోల్డబుల్ ఐఫోన్' వచ్చేస్తోంది.. మార్కెట్లోకి ఎప్పుడో తెలుసా?



దేశంలో, ప్రపంచంలో ఫోల్డబుల్ ఫోన్‌ల మార్కెట్ వేగంగా పెరుగుతోంది. యూజర్లు ఫోల్డబుల్ ఫోన్‌లను కూడా ఇష్టపడుతున్నారు. Samsung, Motorola, Huawei s వంటి ఇతర మొబైల్ తయారీ కంపెనీల ఫోల్డింగ్, ఫ్లిప్ ఫోన్‌లు మార్కెట్లో అందుబాటులో ఉన్నాయి. ఈ సిరీస్‌లో, ఆపిల్ కూడా ఫోల్డబుల్ ఐఫోన్‌లో పనిచేస్తోందని ఒక నివేదిక వచ్చింది. అయితే దేశంలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ఐఫోన్‌కు ఉన్న క్రేజ్ అంతా ఇంతా కాదు. ఐఫోన్ నుంచి ఏదైనా ఫోన్ విడదలకు సంబంధించి అప్‌డేట్ వచ్చిందంటే చాలు.. ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తుంటారు. 2026 ప్రారంభంలో ప్రపంచంలో ఆపిల్ మొట్టమొదటి ఫోల్డబుల్ ఐఫోన్‌ను విడుదల చేయవచ్చని కంపెనీ అంచనాల ద్వారా తెలుస్తోంది. చాలా కాలంగా ఫోల్డబుల్ ఐఫోన్ తీసుకురావాలని వినియోగదారుల నుండి డిమాండ్ కూడా ఉంది.నివేదికల ప్రకారం, ఫోల్డబుల్ ఫోన్ పని ఆలోచన దశను దాటి ముందుకు సాగింది. ఇది కాకుండా, ఫోల్డబుల్ ఫోన్‌లలో ఉపయోగించే భాగాల కోసం కంపెనీ ఆసియాలోని సరఫరాదారులను కూడా సంప్రదించింది. ఇది కాకుండా, కంపెనీ ఈ ఉత్పత్తి కోసం V 68 అనే ఇంటర్నల్ కోడ్‌ను కూడా సృష్టించింది. ఆపిల్ ఎప్పుడు ఫోల్డబుల్ ఫోన్‌ని విడుదల చేసినా శాంసంగ్ ఫోల్డబుల్, ఫ్లిప్ ఫోన్‌లతో దానికి ప్రత్యక్ష పోటీ ఉంటుంది. వినియోగదారులకు కొత్త అనుభూతిని అందించడానికి 2019లో ఫోల్డబుల్ సెగ్మెంట్‌లో ఫోన్‌ను విడుదల చేసిన మొదటి సంస్థ శాంసంగ్. అప్పటి నుండి ఫోల్డబుల్, ఫ్లిప్ ఫోన్‌ల ట్రెండ్ వేగంగా పెరగడం ప్రారంభమైంది.

### ఫోల్డబుల్ ఫోన్‌ల ట్రెండ్ వేగంగా పెరుగుతోంది

జూలై ప్రారంభంలో జరిగిన గెలాక్సీ అన్‌ప్యాక్డ్ ఈవెంట్ 2024లో Samsung Galaxy Z Fold, Z Flip AI ఫీచర్లతో పరిచయం చేసింది.

## డ్రైవింగ్ లైసెన్స్ కంటే ముందు లెర్నింగ్ ఎందుకు ఇస్తారు?

డ్రైవింగ్ లైసెన్స్ పొందే ముందు, మీరు కొన్ని విషయాల గురించి తెలుసుకోవాలి. ఎందుకంటే మీకు లెర్నింగ్ లైసెన్స్ గురించిన గురించి చెప్పబోతున్నాము. ఇది డ్రైవింగ్ లైసెన్స్ పొందడానికి ముందు ఇచ్చే లైసెన్స్. దాన్ని పొందిన తర్వాత మీరు డ్రైవింగ్ నేర్చుకోవచ్చు. ఇది చాలా సులభమైన ప్రక్రియ. ఆర్టీవో సహాయం లేకుండా లైసెన్స్ జారీ అవుతుంది.మీరు డ్రైవింగ్ లైసెన్స్ పొందాలని ఆలోచిస్తున్నారా ? అయితే ఇందుకు సంబంధించి కొన్ని నియమాల గురించి తెలుసుకుందాం. ఎందుకంటే దాని సహాయంతో మీరు RTO -కి వెళ్లకుండానే లైసెన్స్ పొందవచ్చు. డ్రైవింగ్ లైసెన్స్ పొందే ముందు మీరు వద్ద డ్రైవింగ్ టెస్ట్ చేయించుకోవాలి. పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన తర్వాత మాత్రమే మీకు డ్రైవింగ్ లైసెన్స్ జారీ చేస్తారు. అందుకే మీరు కూడా దీని గురించి తెలుసుకోవడం చాలా ముఖ్యంలెర్నింగ్ లైసెన్స్ ఎలా **పొందాలి?**




లెర్నింగ్ లైసెన్స్ పొందడం చాలా సులభం. ఎందుకంటే ఇందులో డ్రైవింగ్ టెస్ట్ ఇవ్వాల్సిన అవసరం లేదు. మీరు ఇంటి నుండి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. అయితే దీనికి ముందు మీరు ఆన్‌లైన్ పరీక్ష చేసుకోవాలి.

### టెస్ట్ ఏమిటి ?

ఈ టెస్ట్‌లో మీ నుండి కొన్ని ముఖ్యమైన విషయాలు అడుగుతారు. మీరు రహదారి సాధారణ నియమాల గురించి అడగబడతారు. అలాగే, ట్రాఫిక్ సిగ్నల్స్ గురించి కొన్ని ప్రశ్నలు అడుగుతారు. వాటికి మీరు సమాధానం చెప్పాలి.

### లెర్నింగ్ లైసెన్స్ ఎందుకు?

మీరు డ్రైవింగ్ పరీక్షకు సిద్ధం కావడానికి లెర్నింగ్ లైసెన్స్ జారీ అవుతుంది. ఈ సమయంలో మీరు డ్రైవింగ్ నేర్చుకోవచ్చు. మీరు ట్రాఫిక్ చలాన్‌ను ఎదుర్కోవాల్సిన అవసరం లేదు. అయితే వాహనంపై ఎల్ అని రాసి ఉంచి ఆ తర్వాతే వాహనం నడపాలి. అయితే లెర్నింగ్ లైసెన్స్ ఇచ్చిన నెల తర్వాత మీరు ఆర్టీవో కార్యాలయానికి వెళ్లి డ్రైవింగ్ చేయాల్సి ఉంటుంది. ఆ

# టీమిండియా మ్యాచ్‌లన్నీ లాహోర్‌లోనే!

చాంపియన్స్ ట్రోఫీ-2025 ఆడేందుకు టీమిండియా పాకిస్తాన్‌కు వెళ్తుందా? లేదా? ఈ ప్రశ్నలకు ఇంకా సమాధానం దొరకలేదు. అంతర్జాతీయ క్రికెట్ మండలి(ఐసీసీ) సర్వసభ్య సమావేశంలో ఈ విషయంపై స్పష్టత వస్తుందని భావించినా.. అలా జరుగలేదు. రోహిత్ సేనను పాకిస్తాన్‌కు పంపేదేలేదని బీసీసీఐ పట్టుదలగా ఉన్న విషయం తెలిసిందే. అయితే, నిబంధనల ప్రకారం మ్యాచ్‌లన్నీ తమ దేశంలోనే నిర్వహించాలని పాకిస్తాన్ క్రికెట్ బోర్డు(పీసీబీ) ఐసీసీకి విజ్ఞప్తి చేసినట్లు తెలుస్తోంది. భారత జట్టును పాకిస్తాన్‌కు తీసుకువచ్చే బాధ్యత ఐసీసీకే అప్పగించినట్లు సమాచారం. ఈ విషయం గురించి పీసీబీ వర్గాలు మాట్లాడుతూ.. "చాంపియన్స్ ట్రోఫీ ఆతిథ్య దేశంగా.. తమ కర్తవ్యాలకు అనుగుణంగా పీసీబీ డ్రాఫ్ట్ షెడ్యూల్‌తో పాటు టోర్నీ ఫార్మాట్‌కు సంబంధించిన వివరాలను ఐసీసీకి సమర్పించింది. ఈ అంశాల గురించి మిగతా దేశాల




బోర్డులతో చర్చించి.. షెడ్యూల్‌ను ఖరారు చేయాల్సిన బాధ్యత ఐసీసీ మీద ఉంది. డ్రాఫ్ట్ షెడ్యూల్‌లో భాగంగా టీమిండియా మ్యాచ్‌లు అన్నీ(ఒకవేళ అర్హత సాధిస్తే సెమీ ఫైనల్, ఫైనల్‌లతో సహా) లాహోర్‌లో నిర్వహిస్తామని తెలిపింది. అంతేకాదు.. అక్కడి టాక్స్ విధానం, వేదికల ఎంపిక, టీమిండియా మ్యాచ్‌ల నిర్వహణకు ప్రభుత్వం నుంచి తీసుకోవాల్సిన అనుమతుల గురించి కూడా రాతపూర్వకంగా వివరాలు అందించింది" అని తెలిపాయి. చాంపియన్స్ ట్రోఫీ-2025లో తమ మ్యాచ్‌లకు వేదిక మార్చాలన్న బీసీసీఐ డిమాండ్‌కు ఐసీసీ సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. సర్వసభ్య సమావేశంలో భాగంగా టోర్నమెంట్ నిర్వహణ కోసం అయ్యే ఖర్చుకు గతంలో కంటే అదనపు మొత్తాన్ని బడ్జెట్‌లో చేర్చినట్లు తెలుస్తోంది. ఒకవేళ ఇండియా మ్యాచ్‌లను హైబ్రిడ్ విధానంలో పాక్ వెలుపల నిర్వహిస్తే దాని పర్యవసానాలు, అందుకు అయ్యే ఖర్చు కోసం ఈ మొత్తాన్ని పక్కనపెట్టినట్లు సమాచారం. కాగా డ్రాఫ్ట్ షెడ్యూల్ ప్రకారం మార్చి 1న టీమిండియా- పాకిస్తాన్ మ్యాచ్‌కు ముహూర్తం ఖరారైనట్లు వార్తలు వినిపిస్తున్నాయి.

# హార్దిక్ ను కెప్టెన్సీ నుంచి తొలగించడం ఆశ్చర్యం కలిగించలేదు

**-భారత మాజీ ఫాస్ట్ బౌలర్ ఆశిష్ నెహ్రా**


హార్దిక్ పాండ్యాను టీ20ల్లో కెప్టెన్సీ నుంచి తప్పిస్తూ భారత జట్టు మేనేజ్‌మెంట్ తీసుకున్న నిర్ణయం తనకు ఆశ్చర్యాన్ని కలిగించలేదని భారత మాజీ ఫాస్ట్ బౌలర్ ఆశిష్ నెహ్రా అన్నాడు. క్రికెట్‌లో ఇలాంటివి జరుగుతూనే ఉంటాయని, నయా హెడ్ కోచ్‌గా గౌతమ్ గంభీర్ ఆలోచనా విధానాన్ని తాను అర్థం చేసుకున్నానని చెప్పాడు. హార్దిక్ పరిమిత ఓవర్ల క్రికెట్‌లో చాలా ముఖ్యమైన ఆటగాడని, అదనపు ఫాస్ట్ బౌలర్‌గా ఉపయోగపడతాడని నెహ్రా చెప్పుకొచ్చాడు. రోహిత్ శర్మ వీడ్కోలు అనంతరం హార్దిక్‌కు కాకుండా.. సూర్యకుమార్ యాదవ్‌కు సారథ్య బాధ్యతలు ఇచ్చిన విషయం తెలిసిందే. టీ20 కెప్టెన్సీపై తాజాగా ఆశిష్ నెహ్రా స్పందించాడు. 'హార్దిక్ పాండ్యాను కెప్టెన్సీ నుంచి తప్పించడం నాకేమీ ఆశ్చర్యం కలిగించలేదు. క్రికెట్‌లో ఇలాంటివి జరగడం సహజమే. హార్దిక్ టీ20




ప్రపంచకప్‌లో వైస్ కెప్టెన్‌గా ఉన్నాడు. ఇప్పుడు కొత్త హెడ్ కోచ్ వచ్చాడు. ప్రతి కోచ్, కెప్టెన్‌కి భిన్నమైన ఆలోచనలు ఉంటాయి. గంభీర్ ఆలోచనలు కూడా బిన్నంగా ఉంటాయి. కెప్టెన్సీపై చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్, గంభీర్ కలిసి హార్దిక్‌తో మాట్లాడారనుకుంటున్నా. అలా మాట్లాడడం చాలా మంచిది. సూర్యకుమార్ యాదవ్‌కు కెప్టెన్సీ అనుభవం ఉంది. అతడు రాణిస్తాడని నమ్మకంగా ఉన్నా' అని అన్నాడు. 'హార్దిక్ పాండ్యా టీ20లు ఎక్కువగా, వన్డేలు తక్కువగా ఆడుతున్నాడు. పరిమిత ఓవర్ల క్రికెట్‌లో అతడు చాలా ముఖ్యమైన ప్లేయర్. హార్దిక్ జట్టులో ఉంటే అదనపు ఫాస్ట్ బౌలర్‌గా ఉపయోగపడతాడు. అతడు జట్టుకు సమతూకం తీసుకొస్తాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో ఇంపాక్ట్ ప్లేయర్ లేడనే విషయాన్ని గుర్తించుకోవాలి. హార్దిక్ విషయంలోనే కాదు మ్యాచ్‌లు ఎక్కువగా ఉన్నప్పుడు జట్టులో మార్పులు జరుగుతాయి. రిషభ్ పంత్, కేఎల్ రాహుల్ కూడా కెప్టెన్‌లుగా పనిచేశారని గుర్తుంచుకోవాలి' అని ఆశిష్ నెహ్రా చెప్పుకొచ్చాడు. గుజరాత్ టైటాన్స్‌కు నెహ్రా హెడ్ కోచ్‌గా ఉన్నాడు. వచ్చే సీజన్ లోగా టైటాన్స్‌తో అతడు తెగదెంపులు చేసుకోబోతున్నాడని సమాచారం.

# స్పోర్ట్స్

## గంభీర్ అందుకోనున్న వార్షిక వేతనం రూ.12 కోట్లు




టీమిండియా కొత్త కోచ్‌గా గౌతమ్ గంభీర్ బాధ్యతలు స్వీకరించాడు. శ్రీలంక పర్యటనతో అతని పని మొదలైంది. గౌతమ్ గంభీర్ నేతృత్వంలో ఇదే తొలి విదేశీ పర్యటన. వీటన్నింటికీ గౌతమ్ గంభీర్ బీసీసీఐ నుంచి ఎంత డబ్బు తీసుకున్నాడనేది ఇప్పుడు ప్రశ్నగా మారింది. టీమిండియా ప్రధాన కోచ్‌గా చేరేందుకు అతను ఎంత మొత్తంలో జీతం తీసుకుంటున్నాడు? వంటి ప్రశ్నలకు సమాధానాలు ఇప్పుడు బయటికి వస్తున్నాయి. టీమిండియా ప్రధాన కోచ్‌గా గౌతం గంభీర్‌కు ఎలాంటి ప్యాకేజీ ఉంటుందో ఎట్టకేలకు తెలిసింది. బయటికి వస్తోన్న నివేదికల మేరకు గౌతమ్ గంభీర్‌పై చేసిన ఖర్చు తెలిస్తే మీరు కచ్చితంగా షాక్ అవుతారు. బీసీసీఐ నుంచి గౌతం గంభీర్ అందుకోనున్న వార్షిక వేతనం రూ.12 కోట్లు. అంటే, గంభీర్ సంవత్సరానికి రూ. 12 కోట్లు అందుకోనున్నాడు. అంటే ప్రతి నెలా రూ. 1 కోటి గౌతమ్ గంభీర్ శాలరీగా తీసుకుంటున్నాడు. నివేదికల ప్రకారం, గౌతమ్ గంభీర్ వార్షిక వేతనం రూ. 12 కోట్లు మాత్రమే కాకుండా, అతనికి ఇతర సౌకర్యాలు కూడా ఇవ్వనున్నారు. ఇటువంటి సౌకర్యాలలో ముఖ్యమైనది విదేశీ పర్యటనలలో పొందే రోజువారీ భత్యం. ఈ మొత్తం రూ. 21000లుగా ఉంటుంది. గౌతమ్ గంభీర్ జులై 22న భారత జట్టుతో కలిసి శ్రీలంక చేరుకున్నాడు. ఆగస్టు 7 వరకు అక్కడే ఉంటాడు. దీని ప్రకారం శ్రీలంక టూర్‌లో గౌతమ్ గంభీర్‌కు 16 రోజుల మొత్తం అలవెన్స్ రూ.3,36,000లు అందుకోనున్నాడు. గౌతమ్ గంభీర్ జీతం, అలవెన్సులు కాకుండా మరో రెండు సౌకర్యాలు పొందనున్నారు. వీటిలో ఒకటి బిజినెస్ క్లాస్‌లో ప్రయాణం, మరొకటి ఫైవ్ స్టార్ హోటల్‌లో బస చేసే ఏర్పాటు. ప్రస్తుతం, గంభీర్ శ్రీలంకలో ఈ సౌకర్యాలన్నింటినీ అనుభవిస్తున్నాడు. అక్కడ గంభీర్ కోచింగ్‌లో టీమ్ ఇండియా వైట్ బాల్ సిరీస్ ఆడబోతోంది.

